# రైతు వదనంలో చిరునగవు నీ స్వప్నం కావాలి



డా॥ వై.ఎస్.రాజశేఖరరెడ్డి
ముఖ్యమంత్రి



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి
ఎమ్పీ, విశాఖపట్నం



శ్రీ వాకాటి నారాయణరెడ్డి
నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్

నన్నెంతో అభిమానించే
నేనెంతో ఆదరంగా చూసే
హితుడు, స్నేహితుడు

## వాకాటి నారాయణరెడ్డి

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్
అధ్యక్షుడిగా ఎన్నిక కావడం
నాకెంతో ఆనందదాయకం.

రైతాంగ సేవకు ఈ పదవి నీకొక అవకాశం కావాలి
నీ నేతృత్వంలో సహకార బ్యాంక్ అప్పులిచ్చే సంస్థగా కాక
ఆపదలో ఆదుకునే నేస్తంగా పరిణితి చెందాలి
నీ కృషితో జిల్లాలోని ప్రతి రైతు వదనంలో చిరునగవు వెలగాలి
నీ తర్వాత రాబోయే వారు నిన్ను ఆదర్శంగా తీసుకునే స్థితి కలగాలి

ఆ కృషిలో నీ లోపం వుండదని
నీ కృషికి విజయం తథ్యమని
నా నమ్మకం, నా ఆకాంక్ష.

**DYPA ARJUN REDDY**
**ATA - NRI CHAIRMAN**

Registered : RN 1156/57

No. PMG / VJ / 9 - 8 / 03


## ఎయిడ్స్ భూతం

5వ పేజీ తరువాయి

నిర్వాకం ఫలితంగా ఎన్నో కుటుంబాల్లో తల్లి లేక తండ్రి దూరమై ఆలనాపాలనా కరువైన చిన్నారులు మనోవ్యథతో మనకు కన్పిస్తారు. ఎయిడ్స్ వ్యాధి సోకి మరణించిన వ్యక్తుల కుటుంబాలు సామాజికంగా ఆర్థికంగా చితికిపోయిన దాఖలాలు స్పష్టంగా గోచరిస్తున్నాయి. ముఖ్యంగా వరికుంటపాడు మండలంలోని కాంచెర్వు, గువ్వాడి, ఇస్కపల్లి, దక్కనూరు, అశోక్ నగర్, వేంపాడు, రామాపురం, ఉదయగిరి మండలంలోని గండిపాళెం, అప్పసము

ఏజన్సీని సంప్రదిస్తే కొత్తగా ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టినందున తమకు లిస్టు వస్తేనే గ్యాస్ ఇస్తామని చెప్పుండడంతో వీరి పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. ఈ విషయమై ఎమ్పీడిఓ ఆఫీసు సిబ్బందిని అడిగితే 15 రోజుల్లో లిస్టును పంపుతామంటున్నారు. అటు ఎమ్పీడిఓ ఆఫీసు సిబ్బంది లిస్టు పంపక పోవడం, స్పార్క్ గ్యాస్ ఏజన్సీ వారు గ్యాస్ ఇవ్వక పోవడంతో గ్యాస్ లేక వినియోగదారులు బ్లాక్‌లో కొనుగోలు చేస్తున్నారు. అధికా



నెల్లూరు మద్రాసు బస్టాండ్ వద్ద శ్రీ సూర్య హాట్‌ఫుడ్స్ నిర్వాహకుడు మునగల తిరుపాల్‌రెడ్డి కుమార్తె మమత, శ్రీనివాసులురెడ్డిల వివాహం నవంబర్ 25తేదీ టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

ద్రం గ్రామాల్లో ఈ దారుణాలు జరిగిన ఆధారాలున్నాయి. కుటుంబ వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న ఈ ప్రాణాంతకమైన ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలను చైతన్య పరచాల్సిన అవసరం ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రతి పౌరునిపై వుంది.

రుల వైఖరి వల్ల ప్రభుత్వమే వినియోగదార్లను బ్లాక్ వైపుకు మళ్లించి అక్రమ గ్యాస్ వ్యాపారాన్ని ప్రోత్సహించినట్లవుతోంది. దీనిపై తక్షణమే అధికారులు స్పందించి వినియోగదారులకు సత్వర న్యాయం చేయాల్సి వుంది.

## తలుపూరుపాడులో అతిసార

సంగం మండలంలోని తలుపూరుపాడు గ్రామంలో పారిశుధ్యం లోపించిన కారణంగా అతిసార వ్యాధి ప్రబలింది. సకాలంలో స్పందించని వైద్య సిబ్బందిపై ఎమ్మార్వో ఆగ్రహం వ్యక్తం చేశారు. 26తేది తలుపూరుపాడు, చెన్నవరప్పాడు గ్రామాలలో పర్యటించిన ఎమ్మార్వో నాగభూషణం బాధితులను పరామర్శించారు. వైద్య పరికరాలు లేకుండా సిబ్బంది వైద్యసేవలు అందజేస్తుండడంతో వారిని ప్రశ్నించారు. సెలైన్ బాటిళ్లను స్టాండుకు గాక, కిటికీలకు తగిలించి చికిత్స చేస్తుండడాన్ని గమనించిన ఎమ్మార్వో, సిబ్బంది పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేయడమే గాక డిఎంఅండ్ హెచ్ఓకు ఫిర్యాదు చేశారు. సంగం, బుచ్చి అస్పత్రుల నుంచి మందులు సరఫరా చేయడంతో ప్రాణ నష్టం జరగకుండా చూడగలిగారు. పారిశుధ్య మెరుగుకు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

## గాలిలో దీపం వినియోగదారులు

సంగం మండలంలో 2000 సంవత్సరంలో దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్ పొందిన వినియోగదారుల పరిస్థితి గాలిలో దీపంలా తయారైంది. గతంలో వీరికి నెల్లూరు బాలాజీనగర్‌లోని సివిల్ సప్లయిస్ ఇండేన్ డిస్ట్రిబ్యూటర్ ద్వారా గ్యాస్‌ను సరఫరా చేసేవారు. తర్వాత ఆత్మకూరు స్పార్క్ ఇండేన్ గ్యాస్ ఏజన్సీకి బదిలీ చేశారు. ప్రస్తుతం ఈ వినియోగదారులు గ్యాస్ కోసం ఆత్మకూరు

## కావలిలో మద్యం ధరలు పెంచేశారు

మద్యం అమ్మకాలు తగ్గినా ధరలు పెంచి తమ ఆదాయాలు పెంచుకోవడంలో కావలి మద్యం వ్యాపారులు విజయం సాధించారు. తాగుబోతులలో సగం మంది దీక్షమాలలు ధరించడం, గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పొలం పనులలో నిమగ్నం కావడంతో మద్యం అమ్మకాలు సగానికి సగం తగ్గిపోయాయి. అయితే వ్యాపారులు, ఎక్సైజ్ శాఖ అండతో చక్కని ఉపాయం కనుగొన్నారు. సిండికేట్‌గా మారి క్వార్టర్ బాటిల్ మీద 10 రూపాయలు చొప్పున ధర పెంచడంతో ప్రస్తుతం కావలిలో ఎమ్మార్పీ రేటు కన్నా పది రూపాయలు అదనంగా ప్రతి బ్రాందును అమ్ముతున్నారు. ఎక్సైజ్ శాఖ మాత్రం ఈ విషయం తెలియనట్లు లంచాలు తీసుకొని గమ్మునై పోతూంది.

## కామాక్షితాయి

5వ పేజీ తరువాయి

వర్గాల్లో దీమల రమేష్ తప్ప మిగతా వాళ్లు దేవస్థాన అభివృద్ధికి పాటుపడిన దాఖలాలు లేవు. కొత్త ఛైర్మన్ సన్నపురెడ్డి వేణుగోపాల రెడ్డి మనసు పెట్టి ఆలయాన్ని ఒక దారికి తేవాల్సిన అవసరం వుంది.

## కార్పొరేషన్

2వ పేజీ తరువాయి

మాత్రం ఘోరమైన విషయం. ఈ దొంగ రశీదుల దోపిడీ ఒక్క ఖాళీ స్థలాలకే పరిమితమౌతుందా లేక ఇతరత్రా పనుల

విషయంలోనూ నకిలీ బిల్లు పుస్తకాలు వాడకంలోకి వస్తున్నాయా అన్న శంక కల్గుతున్నది.

ఒకరకంగా చెప్పాలంటే కార్పొరేషన్ పాలన అస్తవ్యస్తం అయిపోతున్నది. ఎవడికి పుట్టిన బిడ్డవురా వెక్కి వెక్కి ఏడ్చేవు అన్నట్లు తయారౌతున్నది. దీన్ని సరిదిద్దడం ఒక్క మేయర్ వల్ల అయ్యే పనికాదు. ఆమె అంత స్వేచ్ఛగా పనిచేసే వీలు కూడా కన్పించడం లేదు. ఇటు కార్పొరేషన్‌తో పాటు అధికారులంతా ఎమ్మెల్యే అడుగుజాడలలో నడుస్తున్నప్పుడు మేయర్ ఏమి చేయగలదు? పురపాలనను ఇట్లా అనాథవలె వదిలివేయడం ఎవరికీ మంచిది కాదు. ఇటు ఎమ్మెల్యే అటు కార్పొరేటర్లు కలిసి దీన్ని చక్కదిద్దడానికి మనసు పెట్టి పనిచేయవలసిన సమయం ఆసన్నమైంది. తమ ఇష్టులు, చెప్పిన మాట వినేవారు అనే అర్హతను ప్రక్కన పెట్టి, నిజంగా పని చేయగల అధికారులు, సిబ్బందిని నియమించుకుని, అదుపు తప్పి పోతున్న అవినీతికి అడ్డుకట్ట వేస్తే తప్ప కార్పొరేషన్ బాగుపడదు. అది ఎంత త్వరగా జరిగితే అందరికీ అంత మేలు.


Wangs KITCHEN
Delightfully Chinese

గత పన్నెండు సంవత్సరాలుగా ఉత్తమమైన సేవలతో శ్రేష్ఠమైన ఆహారాన్ని అందిస్తున్న

WANGS KITCHEN
Chennai
చైనీస్ రెస్టారెంట్



ఇప్పుడు
నెల్లూరులో!

ఆదితి క్రిస్టల్
23/1462, (ICICI బ్యాంక్ క్రింద)
దండాయుధపురం, నెల్లూరు - 3.
హోండెలివరీలకు సంప్రదించండి : 0861 - 2316622
Combo Lunch veg.Rs.65/- , Nonveg.Rs.80/-


## ఉత్తరక్రియలు



నంబూరు శేషమ్మ గారు
(స్వర్గీయ నంబూరు సుబ్బరామానాయుడు గారి సతీమణి)

చెరగని చిరునవ్వుతో
అందరిని ఆదరించిన అమృతమూర్తి,
ఆప్యాయత మమతానురాగాలకు
మారుపేరైన దయార్ద్ర హృదయురాలు,
మా తల్లిగారైన

**నంబూరు శేషమ్మ** గారు

27-11-05తేదిన స్వర్గస్తులైనారు.
ఆమె పవిత్ర ఆత్మశాంతికై
భగవంతుని ప్రార్థిస్తూ...

కుమారులు - కోడళ్ళు
నంబూరు మస్తానయ్య చౌదరి - విజయలక్ష్మి
డా॥ నంబూరు రంగయ్య చౌదరి - డా॥ రమణ
ఫోన్స్: 0861 - 2324418, 2387627
98490 66966

పెద్దకర్మ: తేది 7-12-05 బుధవారం ఉదయం నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలం కోడూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.